విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 8 పేజీలు

సీఎంను కలిసిన 'బాలినేని'

- పర్చూరు అభ్యర్థిగా ఎడం బాలాజీ
- ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డికి లైన్ క్లియర్
- జిల్లా రాజకీయాలపై సుదీర్ఘ చర్చ
- ఈ నెల 21 లేదా 22న సీఎం జిల్లాకు రాక

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం బేటీ అయ్యారు. గత కొన్ని రోజులుగా పార్టీ నిర్ణయాలపై అసంతృప్తిగా ఉన్న బాలినేని సీఎంతో బేటీ కావడం ప్రత్యేకత సంతరించుకుంది. వీరిద్దరి మధ్య జిల్లాకు చెందిన రాజకీయ అంశాలను చర్చించుకున్నారు. ఇప్పటికే దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, కొండేపి నియోజకవర్గాల అభ్యర్థులు ఖరారు కాగా తాజాగా పర్చూరు నియోజకవర్గం నుంచి ఎడం బాలాజీని రంగంలోకి దించనున్నట్లు నిర్ణయించారు. నేడో రేపో ఎడం బాలాజీ పేరు అధికారికంగా వైసీపీ అధిష్టానం ప్రకటించనున్నట్లు సమాచారం. అదే విధంగా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిపై గత కొన్ని రోజుల నుంచి కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ప్రస్తుతం ఎంపీగా ఉన్న మాగుంటను కాదని చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ చేయనున్నట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి బాలినేనికి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఇక రాజీ లేదని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కలుపుకొని జిల్లాలో పార్టీని మరింతబలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని బాలినేనికి తేల్చి చెప్పినట్లు సమాచారం. గత కొంతకాలంగా ఒంగోలు ఎంపీ స్థానం నుంచి మరోసారి మాగుంట శ్రీనివాసరెడ్డికే అవకాశం ఇవ్వాలని బాలినేని గట్టిపట్టు పట్టివున్నారు. ఎంపీ అభ్యర్థి ఎంపికపై బాలినేని దృష్టిలో కూడా వ్యతిరేకతను తెచ్చుకున్నారు. మాగుంట పక్షాన గట్టిగా నిలబడ్డారు. మాగుంటకే అవకాశం కల్పించాలని తన అభిప్రాయాన్ని బహిరంగంగానే వెల్లడించి పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించారు. ఈ నేపథ్యంలో బాలినేనికి పార్టీ అధిష్టానం వద్ద గ్యాప్ కూడా పెరిగింది. అయితే సోమవారం బాలినేని సీఎం బేటీ అన్ని సమస్యలకు పరిష్కారం దొరికినట్లయింది. మాగుంట విషయం ఇక మరిచిపో... పదేపదే మాగుంట పేరు ప్రస్తావించాల్సిన అవసరం లేదు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఎంపీ అభ్యర్థిగా టిక్కెట్టు ఇవ్వడం లేదు. ఒంగోలు నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బరిలో దిగుతున్నారు. ఆయనను కలుపుకొని ముందుకెళ్లాల్సిందేనంటూ జగన్మోహన్‌రెడ్డి

మిగతా 2 లో ...

అర్జీలపై అధికారులు అప్రమత్తం

- కలెక్టర్ పి. రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన, జగనన్నకు చెబుదాంలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.స్పందన కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.భూముల సర్వే సమస్యలపైనే అర్జీలు స్పందనలో అధికంగా నమోదవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్లు సక్రమంగా విధులు నిర్వ హించకపోవడంతోనే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.భూముల సర్వేపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సర్వేశాఖలోని అధికారులు తమ పనితీరు మార్చుకోవాలన్నారు.నిర్లిప్తంగా వ్యవహరించే సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అర్జీలు పునరావృతంగాకుండా అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాల న్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు గడువు తీరినప్పటికీ పరిష్కరించకపోతే సంబంధితశాఖ అధికారులను బాధ్యులుగా చేయాల్సి ఉంటుందన్నారు.వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ప్రస్తుతం విద్యుత్ శాఖలో రెండు, వైద్య ఆరోగ్య శాఖలో, పంచాయతీలో , జల వనరుల శాఖలో, ఆర్డబ్ల్యూఎస్‌లో,మెప్మాలో ఒక్కొక్కటి అలాగే ఒకటి పెండింగ్‌లో ఉండడంపై అధికారులను నిలదీశారు. ఆడుదాం ఆంధ్రా క్రీడలలో బాపట్ల జిల్లా జట్లు ఫైనల్స్‌కు చేరడం అభినందనీయమన్నారు. నిర్మాణాలు పూర్తిచేసిన గ్రామ సచివాలయాల భవనాలు త్వరగా ప్రారంభించాలన్నారు.గ్రామదర్శినిలో గుర్తించిన పనులకు సత్వరమే అంచనాలు వేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. వాటికి మినరల్ ఫండ్ నుంచి నిధులు కేటాయిస్తామని,ఆ పనులు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'గుండ్లకమ్మ'పై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

-కనీస స్పందన లేని ప్రజాప్రతినిధులు

-గుండ్లకమ్మ ప్రాజెక్టు ఆయకట్టు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు: కొట్టుకుపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండు, మూడవ నంబర్ గేట్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయటమే కాకుండా మిగిలిన గేట్లకు మరమ్మతులు చేసి సాగర్ జలాల ద్వారా ప్రాజెక్టుకు నీరందించి, ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడటమే కాకుండా ఒంగోలుతో పాటుగా 45 గ్రామాల ప్రజలకు తాగునీరు అందించానలి గుండ్లకమ్మ ప్రాజెక్టు ఆయకట్టు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు మరమ్మతులపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ నీరందించకపోవడం దురదృష్టకరమనే రైతు సంఘాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ప్రభుత్వానికి సమస్యక తీవ్రతలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీసుకు 25 గ్రామాల నుండి ప్రజలు కార్డుల ద్వారా తెలియజేసినప్పటికీ ముఖ్యమంత్రి స్పందించకపోవడం ప్రకాశం జిల్లా ప్రజల ఎడల ఆయనకు ఆసక్తి లేదని అర్థమవుతుందన్నారు. భవిష్యత్తులో రైతుల ఆగ్రహానికి

మిగతా 2 లో ...

ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉండాలి

కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : రాబోయే సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా స్వేచ్ఛగా సజావుగా నిర్వహించేందుకు సంసిద్ధం కావడంతో పాటు నోటిఫికేషన్ కు ముందు, తరువాత చేపట్టా ల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని స్పందన హాలు నుండి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, వీడియో కన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, డిఈఈలు, ఏఈలు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమావేశమై రాబోయే సార్వత్రిక ఎన్నికల సంసిద్ధత, జిల్లాలో అమలు జరుగుచున్న హౌసింగ్ ప్రోగ్రాం, పేదలకు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఆరోగ్య శ్రీ మరియు ఆయుష్మాన్ భాం˘త్ కార్డుల పంపిణీ, డైరీ యూనిట్ల గ్రౌండింగ్ తది తర అంశాలపై సమీక్షించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా స్వేచ్ఛగా సజావుగా నిర్వహించేందుకు సంసిద్ధం కావడంతో పాటు నోటిఫికేషన్ కు ముందు, తరువాత చేపట్టాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు క్షుణ్ణంగా చదవి అవగాహన చేసుకుని, వాటిని అందరూ కచ్చితంగా పాటించా లన్నారు. ప్రతి ఒక్కరూ వారికి అప్పగించిన ఎన్నికల విధులను సజావుగా నిర్వర్తించాలన్నారు. ఇందుకోసం కావాలసిన పరికరాలు సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన సూచనలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా పాటించాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదని స్పష్టం చేస్తూ జనవరి 22వ తేదీన ప్రకటించిన ఓటర్ల జాబితా సరిగా ఉందో లేదో ఒకసారి సరి చూసుకోవాలన్నారు. ఆర్‌ఓ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అధికారులకు ఎన్నికల ప్రక్రియపై అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పు, చేర్పులకు సంబంధించి పెండింగ్‌లో వున్న ఫారాలను రానున్న 3,4 రోజుల్లో డ్రైవ్ మోడ్‌లో క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్, హౌసింగ్ ఇంజనీరింగ్ ఆధికారులతో సమీక్షిస్తూ, కేటాయించిన ఇళ్ల నిర్మాణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సా రించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఎట్టిపరిస్థితుల్లోనూ లక్ష్యాలను అధిగమించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకం కింద జిల్లాలో జరుగుచున్న లబ్ధిదారుల ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్ర˘మంపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, గ్రామ/వార్డు సచివాలయాల్లో చేపట్టిన ఇళ్ల

మిగతా 2 లో ...

సీఎంను కలిసిన బాలినేని

మొదటీ పేజీ తరువాయి

బాలినేనికి ఆదేశించారు. పార్టీ నిర్ణయానికి అనుగుణంగా ముందుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. దీంతో బాలినేని కూడా ఇక చేసేదేమీలేదని సీఎం చెప్పిన మాటలను తూచా తప్పకుండా పాటిస్తానని జగన్మోహన్‌రెడ్డికి హామీ ఇచ్చి బయటకు వచ్చినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఒంగోలులో 25 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీకి క్లియర్ అయ్యింది. ఇప్పటికే ప్రభుత్వం 230 కోట్ల రూపాయలను ప్రభుత్వం రిలీజ్ చేసింది. ఒంగోలు సమీపంలోని అగ్రహారం, వెంగముక్కలపాలెం సమీపంలో 260 ఎకరాలు రైతుల నుంచి సేకరించారు. దాదాపు రైతులకు డబ్బులు కూడా చెల్లించారు. భూములను ప్లాట్లుగా మలిచేందుకు పనులు వేగంగా జరుగుతున్నాయి. పేదలకు పట్టాలు పంపిణి ముఖ్యమంత్రి చేతుల మీదుగానే చేయాలని బాలినేని జగన్మోహన్‌రెడ్డిని కోరారు. ఈ నెల 21 లేదా 22వ తేదీన సీఎం ఒంగోలు వచ్చి ఆయన చేతుల మీదుగా పేదలకు పట్టాలు పంపిణి చేయనున్నట్లు బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

'గుండ్లకమ్మ'పై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

మొదటీ పేజీ తరువాయి

ఈ ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ 18 నెలల్లోనాడు కొట్టుకుపోయిన మూడో నెంబర్ గేటును బిగించమని రైతు సంఘం కోరిన ప్రభుత్వం పట్టించుకోలేదని గత డిసెంబర్ లో వచ్చిన మిస్సాంగు తుఫాను సందర్భంగా నీటి ఒత్తిడిగా తట్టుకోలేక 2నెంబర్ గేటు కొట్టుకుపోవడం జరిగింది ప్రకృతి సహకరించిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వచ్చిన నీరు సముద్రం పాలైంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మరమ్మతులు పూర్తి చేయాలని లేనియెడల సంవత్సరం కూడాసాగునీరు తాగునీర ఉండవని ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వచ్చిందని హెచ్చరించారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి మద్దతును తెలియజేస్తున్నామని ప్రభుత్వ చేతగానితనానికి ఇది పరాకాష్టనే లక్షలాది మంది ప్రజల త్రాగునీటి సమస్యను వేలాది ఎకరాల భూములకు సాగునీటి సమస్యను పట్టించు కోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేశ్వర్లు, కే వెంకట్రావు ,పోకూరు వెంకటేశ్వర్లు, లింగ ఆంజనేయులు, స్వర్ణ కృష్ణయ్య ,ఎస్ డి సర్దార్, వి కోటిరెడ్డి, వి రమణమ్మ, కే వెంకమ్మ, సిహెచ్ ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉండాలి

మొదటీ పేజీ తరువాయి

స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 51 వేల మందికి ఇళ్ల స్థలాలకు సంబంధించి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, అందులో సుమారు 22 వేల మందికి ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కావడం జరిగిందని, మిగిలిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ లో ఏవైనా సాంకేతికంగా సమస్యలు వుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్, అధికారులకు సూచించారు. జిల్లా ఆరోగ్య శ్రీ మరియు ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి వంద శాతం కార్డులు పంపిణీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి జాలి రెడ్డి , గృహ నిర్మాణ శాఖ పిడి పేరయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, క్షేత్ర స్థాయి నుండి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓ , సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బేబీ ప్రాప్ కిడ్స్ ఫొటోగ్రఫీ స్టూడియోను ప్రారంభించిన బాలినేని ప్రణీత్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు:ఒంగోలు గుప్తాస్ మిడ్ టౌన్ ఫస్ట్ ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బేబీ ప్రాప్ కిడ్స్ ఫోటోగ్రఫీస్టూడియో ను వైసీపీ యువనేత బాలినేని ప్రణీత్ రెడ్డి ప్రారంభించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ కాకర్ల రాంబాబు నిర్మించిన కొత్త స్టూడియో ను ప్రారంభించి వారికి అభినందనలుతెలిపారు. బేబీ షూట్స్ లో కొత్త కొత్త టెక్నిక్స్ అంది పుచ్చుకొని కస్టమర్ల అభిరుచులు కనుగుణంగా ఆల్బమ్స్ తయారు ఇస్తున్న రాంబాబును అభినందించారు. ఫోటోగ్రఫీలో కొత్త ఒరవడి అందిపుచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వైసీపీ నాయకులు బొమ్మినేని మురళి పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రగతిలో బాపట్ల జిల్లా

- రఘుపతిని ఓడించేవాడు ఏవడూ లేడు
- ఆర్థికంగానైనా, కండబలం,గుండె బలంతోనైనా రెడీ
- ఒక్కరుగా వచ్చినా సరే.. గుంపులుగా వచ్చిన సరే సిద్ధం
- రఘుపతి మీ మాటలకు భయపడే వ్యక్తి కాదు
- విమర్శలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే కోన

విశాలాంధ్ర - బాపట్ల : ముప్పై ఏళ్లగా ప్రజా జీవితంలో గడుపుతున్నా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా మూడోసారి పోటీకి సిద్ధంగా ఉన్నా.. నన్ను ఓడించాలనే నాపై లేనిపోని ఆరోపణలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారూ అవి అన్నీ మానుకో వాలని లేకుంటే పద్దతిగా ఉండదని ఎమ్మెల్యే కోన రఘుపతి ఘాటుగా హెచ్చరించారు. పట్టణంలో జరిగిన ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో బాపట్ల మండల వైసీపీ బూత కన్వీనర్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ బాపట్ల కేంద్రంగా జిల్లాను చేసుకున్నామని మెడికల్ కాలేజీ తెచ్చుకుని సువిశాలమైన రోడ్లు నిర్మించుకుని అభివృద్ధిలో ముందుకుపోతుంటే ప్రజల్లో నాపై వ్యతిరేఖత పెరిగే విధంగా పనికటు కుని కొంతమంది ఏకంగా విమర్శలు చేసినవే చేస్తున్నారని మండిపడ్డారు. నాపై రెండుసార్లు ఓడిపోయి మూ డోసారి వచ్చి పోటుగాడిలా రౌడీలా ఏదో మాట్లాడుతున్నాడు అతని మాటలకు భయపడే వాడు ఎవడూ లేడనే విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. నాతో ఏ విషయంలో కూడా పోటీ పడలేదని ఆర్థికంగానైనా, కండబలంతోనైనా, గుండెబలంతోనైనా ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నానని ఎవరు వస్తారో రావాలని సవాల్ విసిరారు. రఘుపతి ఎలా గెలుస్తాడో నేను చూస్తా ఓడించి తీరుతాని వాగ్దానాలు చేస్తున్నాడని రెండుసార్లు ఓడిపోయింది గుర్తులేదా మూడోసారి కూడా ఓడిపోవాలని ఆశ గా ఉందా నీ కోరిక తప్పక తీరుస్తా అని చమత్కరించారు. పనికట్టుకుని మరీ కొంతమంది పెద్దలు గ్రూపుగా ఏర్పడి నాపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఒక్కోక్కరుగా వస్తారో గుంపులుగా అందరూ కలిసి వస్తారో రండి ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. నేను వైసీపీ పార్టీ తరుపు నుంచే పోటీ చేస్తానని మీ ఇష్టం వచ్చిన పార్టీ నుంచి పోటీ చేయొచ్చని లేకుంటే లేకుంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి వస్తే తేల్చుకుందామని తెలిపారు. ఇనాళు ఎక్కడో ఉండి ఇప్పుడు వచ్చి ఏదో మాట్లాడాలి అని మాట్లాడటం సరైన పద్దతి కాదనే విషయం తెలుసుకోవాలన్నారు. రాజకీయాలు చేయాలంటే హుందాగా చేయాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తిలేదన్నారు.

భ్రుణ హత్యలు అరికట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : భ్రుణ హత్యలు అరికట్టడానికి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలు తీరుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం జరిగింది. జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వాణి తో కలిసి స్కానింగ్ సెంటర్ల పనితీరుపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. తల్లి గర్భంలో పిండస్త శిశు మరణాలు నిరోధించాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. లింగ నిర్ధారణ చేస్తే సంబంధిత సెంట ర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కానింగ్ తదుపరి లింగ నిర్ధారణ చట్ట రిత్యా నేరం అన్నారు. ఆయా సెంటర్ లపై కమిటీ లోని అధికారులు దాడులు నిర్వహించాలన్నారు. సెంటర్ల తనిఖీ సమయంలో స్కా నింగ్ కొరకు పురమాయించిన వైద్యులు, సంబంధిత దస్త్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. 69 స్కానింగ్ సెంటర్ల పునరుద్ధరణ ప్రక్రియపై చర్చించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన తదుపరి సమగ్ర నివేదికతోనే అను మతులు ఇవ్వాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మరో నాలుగు స్కానింగ్ సెంటర్ల అనుమతులకు సంబంధించిన దస్త్రాలను జిల్లా కలెక్టర్, జడ్జిలు స్వ యంగా నిశిత పరిశీలన చేశారు. క్షేత్రస్థాయిలో విచా రిస్తున్న ఫోటోలు, సంబంధిత ధ్రువ పత్రాలు పరిశీలన నివేదిక సమర్పించిన తదుపరి అనుమతులు ఇవ్వా లన్నారు. కమిటీలోని అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే మాతృ, శిశు మరణాలు సైతం అరికట్టవచ్చన్నారు. ముఖ్యంగా కౌమార దశ బాలికలు, గర్భిణుల్లో రక్తహీనత నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య, ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఐరన్ మాత్రల వాడకం పెంచాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే నవసమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆదరణ ఎస్పీ అదనపు పి మహేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.విజయమ్మ, వైద్య విధాన పరిషత్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, డా.రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాల్లో మద్యం చిచ్చు

విశాలాంధ్ర-కనిగిరి : అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా మద్యాహ్నం నిషేది స్తాం అక్క చెల్లెల కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న మద్యాన్ని స్టార్ హోటల్‌కి పరిమితం చేస్తామని ప్రతిపక్షంలో ఉండగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పిన మాటలు ఇవి... అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన హామీని పూర్తిగా విస్మరించారు. పైగా మద్యం దుకాణాలను ప్రభుత్వ ఆధారంలోని నడుపుతూ రాష్ట్రానికి ప్రధాన ఆదాయంగా మార్చారు ఇంకా ధరలు విపరీతంగా పెరగ టం నాణ్యత లేకపోవడంతో మందుబాబులు ఆర్థికంగా ఆరోగ్యపరంగా దెబ్బతింటున్నారు.

ఆదాయంలో సగానికి పైగా మందుకి :

ప్రతినిత్యం భవన నిర్మాణరంగా కూలీలు, అసంఘటిత కార్మికులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు.. నిత్యం ఏదో ఒక శారీరక శ్రమ చేసుకుంటూ జీవనోపాధి సాగిసు న్నారు. అయితే రాత్రికి శారీరక శ్రమ నుంచి కొంత ఉపశమనం పొందటానికి మద్యం తాగు తుంటామని కూలీలు చెబుతు న్నారు. రోజుకు 500 సంపాదించే కూలి సాయంకాలానికి క్వార్టర్ బాటిల్ రూ. 200, ఇతర ఖర్చులకు రూ.100 పెట్టి మిగిలిన రూ. 300 రూపాయలు ఇంట్లో ఇవ్వటంతో కుటుంబ పోషణ జర గక కుటుంబ సభ్యులు ఆర్థిక ఇ బ్బందులు పడుతున్నారు. కొంత మంది నిత్యం తాగుడుకు బానిస లుగా మారి అనారోగ్యానికి గురవు తున్నారని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంపూర్ణ మద్యపానం నిషేధించా లని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన అంతమొందించాలి

- జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ అరాచక పాలన అంతమొందించే వరకు జనసేన,తెలుగుదేశం పార్టీ సమిష్టిగా పోరాటం చేస్తామని జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ తెలియజేశారు.సోమవారం కుచెళ్లపాడు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి తన తండ్రి పేరు ప్రఖ్యాతలు అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చి అరాచకపాలన సాగిస్తున్నారని,తనకు అండగా నిలిచిన వర్గాలపైనే కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రాజ్యాంగపరమైన పాలన సాగటం లేదని జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలన అమలవు తుందన్నారు. ఈ అరాచక పాలనపై ప్రజలు ప్రశ్నించే రోజులు దగ్గరలో ఉన్నాయని ప్రజాపక్షంగా రాష్ట్రంలో జరుగుతున్న అరాచకపాలన అంతమొందించడానికి జనసేననేత పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో జతకట్టి ప్రజాపక్షంగా పోరాడు తున్నట్టు గుర్తుచేశారు. జనసైనికులు అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపుని చ్చారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని రాబోయేది జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వమేనని అనురాధ దీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలియజేశారు. సమావేశంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, బ్రహ్మం, కోటేశ్వరరావు,నవీన్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు బొద్దికూరపాడు విద్యార్థులు

విశాలాంధ్ర-తాళ్లూరు : బొద్దికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. వెన్నపూస ఓంకార్ మహేశ్వర్‌రెడ్డి, వెదురూరి తులసి హర్షిణి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలలో గెలుపొంది తమ ప్రతిభ పాటవాలతో గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతంలో జన్మించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల ప్రతిష్టను జాతీయస్థాయిలో ఇనుమడింపచేశారు. విద్యార్థులను హెచ్‌ఎం పి సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు సంగన రవి ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ మందా సామ్సన్, ఉపసర్పంచ్ పులి ప్రసాద‌రెడ్డి, ఎంపీటీసీ కొప్పుల బాలకోటయ్య, పీసీ చైర్మన్ వై కృష్ణారెడ్డి, ఎస్ యోగిరెడ్డి, ఎస్ అంజిరెడ్డి, సిహెచ్ సురేష్, ఎన్ రవి, వీ వెంకటేశ్వర్లు, ఎం ధనలక్ష్మి, ఎస్.కె అబ్దుల్ కరీం, జె లలిత, ప్రభాకర్ రావు, పి ఆంజనేయులు, జి తిరుపతయ్య, జి పోలబాబు, ఎం స్వరూపారాణి, పి ఉషారాణి, వి శేషు, రికార్డ్ అసిస్టెంట్ ఎస్కే కాలేశావలి అభినందించారు.

సింహారెడ్డికి ఇంపాక్ట్ ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో విఠలాపురం గ్రామానికి చెందిన కైపు సింహారెడ్డికి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ టీటీడబ్ల్యూఎస్ ఉత్తమ అవార్డు దక్కింది. హైదరాబాదులో ఆదివారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ టీటీడబ్ల్యూఎస్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సింహారెడ్డి ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఇంపాక్ట్ ఈడి శ్యామ్ రాథోడ్, ఇంపాక్ట్ డైరెక్టర్ జగన్ గురూజీ, ప్రొఫెసర్ విశ్వనాథం, ఇంపాక్ట్ ప్రతినిధి గోప వెంకట్ తదితరులు ఉన్నారు. ఇంపాక్ట్ కంపెనీ ద్వారా ఉత్తమ అవార్డును అందుకున్న కైపు సింహారెడ్డిని విఠలాపురం గ్రామానికి చెందిన పలువురు మిత్రులు ,గ్రామస్తులు, బంధువులు ఆయనను అభినందించారు.

రేపటి అధికజన మహాసంకల్పసభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర దళిత సేన ప్రజా సంఘాల నాయకులు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర దళితసేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఐక్యత విజయపథం మాజీ కలెక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం గుంటూరులో నాగార్జున విశ్వవిద్యాలయ యూనివర్సిటీ వద్ద జరిగే అధికజన మహాసంకల్ప సభ జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం వాల్‌పోస్టర్లను రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి, పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అన్నవరపు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. మాజీ కలెక్టర్ విజయకుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, అగ్రకులపేదల హక్కులకోసం కొన్నివేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు చెప్పారు. రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, నాగేశ్వరరావు,కంద్లకుంట ఇసాక్ బాలకృష్ణ, జెండ్రాసుపల్లి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-మార్కాపురం :రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేపీ నాగార్జునరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె.పి నాగార్జున రెడ్డికి నాయకులు కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన వైసిపి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సృజనాత్మకతకు పదును పెట్టాలి

ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర-బాపట్ల: బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని గుంటూరు, తెనాలి ఉప విద్యాశాఖ అధికారులు పి.వెంకటేశ్వరరావు, ఎం.నిర్మల పేర్కొన్నారు. స్థానిక గుంటూరు పాత బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్‌లో బాపట్ల,గుంటూరు జిల్లాల ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సృజనాత్మకతకు పదును పెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహిస్తున్నామన్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక,ఇన్‌స్పైర్ ప్రదర్శనలో విద్యార్థులు పాల్గొని వారి మెదడుకు పదును పెట్టుకోడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన ప్రయోగాలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. చిత్తూరులో ఈనెల 18న రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన ప్రాజెక్టులను ప్రకటించారు. విజేతలకు సర్టిఫికెట్లు , మెమెంటోలు బహూకరించారు. బాపట్ల జిల్లా నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసిన నాలుగు ప్రాజెక్టులను రూపొందించిన బాల శాస్త్రవేత్తలను గైడ్ టీచర్లను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరావు అభినందించారు.

రాష్ట్రస్థాయిలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాపట్ల జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక చేశారు. జిల్లాలోని బల్లికురవ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సంపతి అమూల్య, ఇంకొల్లు మండలం పావులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి చరతనగండ్ల అమూల్య, వేమూరు మండలం జంపని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సింధు, బి.వైజ, శ్రీప్రకాశం గవర్నమెంట్ హైస్కూల్ అద్దంకి నుండి ఎల్లల వైష్ణవి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఢిల్లీ ప్రతినిధి కృష్ణ జస్విన్, డీసీ ఈ.బీ సెక్రటరీ లలిత్ ప్రసాద్,ఉర్దూ డి.ఐ ఖాసిం, అడుసుమల్లి రవికుమార్,మహమ్మద్ సాదిక్,సైన్స్ కో-ఆర్డినేటర్లు గౌసుల్ మీరా,పవని భానుచంద్రమూర్తి సికిందర్ మీర్జాన్ పాల్గొన్నారు.

టెక్నాలజీపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులందరూ నూతన టెక్నాలజీపై అవగాహన కలిగి ఉన్నట్లయితే లాభసాటి వ్యవసాయాన్ని పొందవచ్చని మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరు లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులకు టెక్నాలజీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రసాదరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన నూతన సాంకేతిక వ్యవసాయ విధానాన్ని తెలియచేసే విధంగా బటన్ నొక్కడంతోనే పూర్తి వ్యవసాయ సమాచారం తెలుసుకునే విధంగా నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. రైతులంతా తమ మొబైల్ ఫోన్లలో 94 94 92 18 73 నెంబర్‌కు హాయ్ అని పెడితే క్యూఆర్ కోడ్ వస్తుందని దానిని సరి చేసుకుని ఓకే చేసినట్లయితే ప్రతి రైతు అగ్రి చాట్ యాప్ నందు నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రైతులకు తెలుగులో వ్యవసాయానికి సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రి చాట్ బాట్ అనే సాంకేతికను తీసుకువచ్చిందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

శనగ పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో 5×5 వ్యాసార్థంలో శనగ పంట కోత ప్రయోగం నిర్వహించినట్లు దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5×5 వ్యాసార్థంలో శనగ పంట కోత ప్రయోగం నిర్వహించగా 3కేజీలు8 గ్రాముల దిగుబడి వచ్చిందని తెలిపారు. ఈ లెక్కన ఎకరాకు 4 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, గ్రామ వ్యవసాయ సహాయకులు కె గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు ప్రారంభం



విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్ల గట్టు పంచాయతీ పరిధిలోని నాయుడుపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి నిధులతో మంజూరైన రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డును సోమవారం జడ్పిటిసి సభ్యుడు దాసరి ఏడుకొండలు ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తుందని రానున్న ఎన్నికల్లో మరల జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉప సర్పంచ్ గాడి కోటిరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకట కొండయ్య సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు గరికపాటి పరామర్శ

విశాలాంధ్ర-దర్శి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో దర్శి, దొనకొండ మండలాలలో దర్శి నియోజకవర్గ జనసేన నేత గరికపాటి వెంకట్ సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. నేతలు, కార్యకర్తల కుటుంబాలను కలుసుకొని వారిలో మనోధైర్యాన్ని నింపారు. కొంతమేర ఆర్థిక సహాయం అందించారు. దొనకొండ మండలం గుట్టమీదపల్లెలో గోరంట్ల వెంకటరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబంలో ఒకరిని కోల్పోవడం బాధ కలిగిస్తుందని వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందించారు. దొనకొండ లో కొదమల ప్రవీణ్ ఇంటికి వెళ్లి సహాయం అందించారు. ఎర్రబాలెంలో సగినాల భూతప్పను ఓదార్చారు. రామాపురం గ్రామంలో సానుభూతిపరులను కలుసుకొని వారితో కొద్దిసేపు పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. చిన్న కాశయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. పేద ప్రజల బాగోగులను తెలుసుకొని ఇంటింటికి వెళ్లి ఓదార్చడం పలువురికి వెంకట్ ఆదర్శంగా నిలిచారు.

అంబేడ్కర్ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-కురిచేడు : మండల కేంద్రమైన కురిచేడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశించేందుకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె. అరోనుబాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపాలన్నారు. మార్చి 10న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ఐదవ తరగతిలో 80 సీట్లు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం. 14/2023 ఇన్ ఓ.ఎస్ నెం.135/2015

చందోలు సుబ్రహ్మణ్యం - D.H.R

V/s

మోటమర్రి మారుతీ రావు - J.D.R

టు

మోటమర్రి మారుతీ రావు తండ్రి కోటేశ్వరరావు R/o ఈస్ట్ గంగవరం గ్రామము, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది: 13-3-24న ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని, లేక ఏజెంటు ద్వారా గాని హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని ఎడల మీ పరోక్షము తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారిఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 13-3-24

జి.టి.శివశర్మ, అడ్వకేట్
దరిశి, ప్రకాశం జిల్లా.

భూహక్కు చట్టానికి వ్యతిరేకంగా రిలే దీక్షలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం అమల్లోకి తీసుకుని వచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ చీరాల కోర్టు సముదాయాల ఆవరణలో న్యాయ వాదులు రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. న్యాయ వాదులు కరవది భానుప్రకాష్ కుమార్,ఎం.వి చలపతిరావు,చంద్రశేఖర్,పద్మిని,మణినాగశయనలుదీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భూ యాజమాన్య హక్కులను కాలరాస్తూ అమల్లోకి తెచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలన్నారు. వారికి టీడీపీ ,జనసేన,ఇతర వర్గాల ప్రజలు సంఘీభావం ప్రక టించారు. రమేష్ బాబు,కాజా వెంకట సుబ్రహ్మణ్యం, కారంపూడి పద్మిని,న్యాయవాదులు పాల్గొన్నారు.

అంకితభావంతో శ్రమిస్తే విజయం సాధ్యం

విశాలాంధ్ర - చీరాల : నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి నిర్దిష్ట ప్రణా ళిక,అంకిత భావంతో నిరంతరం శ్రమిస్తే పోటీ పరీక్షల్లో విజయం సాధ్యమౌతుందని మోటివేషనల్ స్పీకర్ కందేపి రాజశేఖర్ అన్నారు. మానవతా సంస్థ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ మహిళ కళాశాలలో సోమవారం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలపై,కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన ఉండాలన్నారు. తదనంతరం మానవతా సంస్థ సభ్యులు రాజశేఖర్‌ను ఘనంగా సత్క రించారు.ఈ కార్యక్రమంలో నాగ విరాభద్రాచారి,కళాశాల ప్రిన్సిపాల్ రమణమ్మ, ఎస్.యలమందరెడ్డి,బి. బ్రహ్మారెడ్డి, సుందరరావు, అధ్యాపకులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పద్మశాలీల కుల గురువు భక్త మా ర్కండేయ జయంతిని సోమవారం సంఘ సభ్యు లు ఘనంగా నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వల్లి దేవసేన సమేత చెన్నకేశవ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కందుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మార్కండేయని కుమారుడు భావన ఋషి చేనేతను మొట్టమొదటిసారిగా కనుగొన్న మహనీయు డన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివి శ్రీనివాసరావు విన్నకోటి రా మారావు,పెనుమర్తి రత్తయ్య,కందుల రామ్మోహన్‌రావు, వెంకట సుబ్బారావు,మమ్మలేటి వెంకటలక్ష్మి,ఆకురాతి కోటేశ్వరరావు,బిట్రా లక్ష్మీనారాయణ,దివి రాధాకృష్ణ మూర్తి,వెంకటేశ్వరరావు,కౌతరపు శ్రీనివాసరావు,రాచా బత్తునినాగమహేశ్వర,సిద్ధాంతి ఒరుగంటి భవన ఋషి తదితరులు పాల్గొన్నారు

పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : విద్యార్థులు వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని జిల్లా ఇమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీభార్గవి హైస్కూల్‌లో ఆయన నులిపురుగు నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల విద్య తో పాటుగా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్ డి.నాగేశ్వరరావు డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఎన్.కోటయ్య పాఠశాల సెక్రటేరియట్ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఏఎన్ఎంలు లావణ్య,శాంతి ప్రియ ఉపాధ్యాయులు సరిత,సునీత,దివ్య తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగం అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



విశాలాంధ్ర - బాపట్ల : పారిశ్రామిక రంగంగా బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికా రులంతా తమ వంతుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లా పారిశ్రామిక,ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది.పరిశ్రమల స్థాపనకు ఔత్సా హికులను అధికంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు.జిల్లాలో తాజాగా స్థాపించిన 313 పరిశ్రమలకు రూ.11.08 కోట్లు రాయితీ నగదును జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ప్రభుత్వం నుంచి లబ్ది పొందుతున్న లబ్ది దారులంతా తమ ఉత్పత్తులను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.బాపట్ల జిల్లాను పారిశ్రామికవాడగా తీర్చిదిద్దాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఉత్పత్తులు పెరిగితే ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు.ఆ దిశగా అధికారులు పనిచేయాలన్నారు. నూతనంగా 329 దరఖాస్తులు సింగిల్ డెస్క్ విధానంలో దం ఖాస్తులు చేసుకోగా 306 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించి అర్హులుగా గుర్తించామన్నారు.21 దర ఖాస్తులు పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. పిఎంఈజిపి పథకం కింద 814 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించామన్నారు.302 దరఖాస్తులకు అ ర్హత ఉన్నట్లు గుర్తించి మంజూరు చేశామన్నారు. వాటిలోనూ రూ.5.66 కోట్ల నిధులతో 192 యూ నిట్ల స్థాపనకు నిధులు విడుదల చేశామన్నారు. విశ్వకర్మ యోజన కింద 422 దరఖాస్తులు రాగా పరిశీలించే ప్రక్రియ జరుగుతుందన్నారు.సాంకేతిక సమస్యలతో మునిసిపాలిటీల నుంచి రాష్ట్రస్థాయికి వెళ్లలేదన్నారు.వాటిపై స్పష్టమైన నివేదికలు ప్రభుత్వానికి పంపాలన్నారు.బాపట్ల, చీరాల, అద్దం కి ప్రాంతాలలోని ఏపీఐఐసి భూముల్లో పరిశ్రమల స్థాపనకు అనుమతులు ఇవ్వడానికి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై.రామకృష్ణ, ఎల్‌డిఎం శివకృష్ణ,కమిటీ సభ్యులైన ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ,ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ, డిక్కీ జిల్లా అధ్యక్షుడు భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ

- బెటాలియన్ కమాండింగ్ అధికారి కె.సత్యనారాయణ

విశాలాంధ్ర-దొనకొండ: ఎన్‌సీసీతో విద్యార్థు లలో క్రమ శిక్షణ అలవడుతుందని ఒంగోలుకు చెందిన 34 బెటాలియన్ కమాండింగ్ అధికారి కె.సత్యనారాయణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వివి రా మాంజ నేయులు అధ్యక్షతన ఎన్‌సీసీ యూనిట్ ప్రా రంభో త్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కమాండర్ సత్యనారాయణ, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 28 పాఠశాలలలో, 12 కళాశాలల్లో మొత్తం 2740 మంది విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులు సమాజ సేవలో ఎంతగానో దేశ వ్యాప్తంగా సేవలందిస్తున్నట్లు చెప్పారు. దొనకొండలో యూనిట్ వచ్చేందుకు హెచ్ఎం రామాంజనేయులు, పీడీ నరసింహారావు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులకు పలు సూచన, సలహాలందించారు. ఎంపీపీ ఉషామురళీ మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యా ర్థులను చూసి మిగిలిన వారు స్ఫూర్తి పొందాలని, ప్రస్తుత సమాజంలో యువత తప్పు దోవ పట్టకుండా ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడతాయన్నారు. ముందుగా పాఠశాలలో ఎన్‌సీసీ కార్యాలయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అతిథులను ఉపాధ్యాయ సిబ్బంది శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించా రు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎన్.సాంబశివరావు, షేక్.అమీర్, పీఎసీఎస్ వైస్ చైర్మన్ సుధీర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంపై

రాజకీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు దారుణం

విశాలాంధ్ర - చీరాల : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంపై మాజీ సీఎం విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిసూ న్నామని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు.సోమవారం చీరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహంపై ఒక రాజకీయ నాయకుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై తీవ్రంగా ఖండిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ జిలానీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను సింబల్ ఆఫ్ నాలెడ్జ్‌గా గౌరవిస్తుంటే,బావిలో కప్పలాంటి సోకాల్డ్ నాయకులు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై రాజకీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు.దేశానికి రాజ్యాంగం అందించిన మేధావిని అవమానించే విధంగా ప్రయత్నించిన దుండగులను ప్రభుత్వం తీవ్రంగా శిక్షించాలన్నారు.ప్రపంచం అంతా ఆయన జ్ఞానాన్ని కొలుస్తుంటే పులివెందులలో ఇలా అవమానించడం వారి మూర్ఖత్వంకు నిదర్శనమని,తక్షణమే రాజకీయ నాయకుల విగ్రహాన్ని తొలగించి ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని ప్రభుత్వమే చట్టపరంగా కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ నజీర్,షేక్ నబీ,షేక్ సుభాని,షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ ఇబ్రహీం,యోహాను తదితరులు పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో నాగులపాలెం గ్రామంలో గల నాగుబడి రంగయ్య అచ్చమ్మ బధిరుల పాఠశాల నందు రోటరీ క్లబ్ హైదరాబాద్ డెక్కన్ వారి అనుబంధ సంస్థ డేర్ ప్రాజెక్ట్ వారి సహకారంతో స్మార్ట్ డిజిటల్ తరగతి గది ప్రారంభించారు. డిజిటల్ పరికరం 2.15 లక్షల రూపాయలు విలువ గల పరికరం నకు 1.15 లక్షల రూపాయలు హైదరాబాద్ డెక్కన్ వారు అందించటం జరిగింది.ఈ సందర్భంగా రోటరీ పిడిజి తాళ్ల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ వికాస్ కార్యక్రమంలో భాగంగా నాగుల పాలెం అర్ సి సి వారి సేవలను కొనియాడారు. .డిజిఈ కే శరత్ చౌదరి గారు మాట్లాడుతూ మూగ చెవిటి విద్యార్థులకు ఆధునిక విద్యా బోధనకు చాలా ఉపయోగంగా ఉంటుందని తెలిపారు .డేర్ ప్రాజెక్ట్ చైర్మన్ త్రిపురనేని మురళి మాట్లాడుతూ భవిష్యత్తులో కంప్యూటర్స్ కూడా స్కూలుకు అందజేయగలమని తెలిపారు .క్లబ్ అధ్యక్షుడు నాగ బై రు శ్రీనివాసరావు కార్యక్ర మానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పం బి సదానంద రెడ్డి ,కోశాధికారి కోమటి ఆంజనే యులు, స్కూలు యాజమాన్యం,రోటరీ ప్రతినిధులు కోట శ్రీనివాస రావు, పాబోలు ఉదయభాస్కర్, కె.ఎస్.ఆర్.కె ప్రసాద్,పాబోలు వెంకన్న, పోలిశెట్టి చంద్రం, కోడూరి సుబ్రహ్మణ్య చారి తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

- మేధా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రత్యేక హోదా విభజిత హామీల సత్వరం అఖిలపక్షం ఏర్పాటు చేయాలి సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు తెలిపారు. సోమ వారం జరిగిన స్పందన కార్యక్రమంలో సమాజ వాది పార్టీ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా విభజిత హామీలు సత్వర సాధన కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు.రాష్ట్ర విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ విభజన ఫలితంగా రాజధా నిని కోల్పోవటం కాకుండా రెవెన్యూ లోటు అనేక ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. విభజిత హామీ లు అమలులో ఆలసత్వం చూపించుట చాలా శోచనీయం అన్నారు.సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిపి అఖిలపక్షం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక హోదాతో పాటు విభజిత హామీలు అన్ని అమలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. లేనిపక్షంలో ఇండియా కూటమిలో ఉన్న రాజకీయ పార్టీలతో కలుపుకొని ప్రజలలో అవగాహన చైతన్యం కలిగించి ప్రత్యేక హోదా సాధించేవరకు ప్రత్యక్ష పోరాటానికి పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు బోయిన సూరిబాబు,కాండ్రు శరత్ కుమార్, మోర్ల చిన వెంకటేశ్వర్రావు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

పీవీకి భారత రత్న ప్రకటించడం హర్షణీయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : భారత దేశ మాజీ ప్రధాని,బహుభాషా కోవిదుడు,పి.వి నరసింహారావుకు అత్యున్నత పురస్కారం భారత రత్న ప్రకటించడం హర్షణీయం అని చీరాల బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నంరాజు సుబ్బారావు అన్నారు.స్థానిక గడియార స్తంభం కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయులన్నారు. జివీ లక్ష్మణ్ కుమార్,చంద్ర శేఖర్,గంగవరపు ప్రసాద్,పూర్ణ చంద్రరావు,సర్వి శెట్టి సుబ్బరామయ్య, శర్మ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్‌లో హిందూ డిగ్రీ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

విశాలాంధ్ర - వేటపాలెం : ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వారు 12వ తేదీన ప్రకటించి నటువంటి డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో వేట పాలెం బండ్ల పాపయ్య హిందూ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సోమవారం బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజీలో జరిగినటువంటి అభి నందన సభలో కళాశాల ప్రిన్సిపల్ జి. ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ప్రకటించిన మొదటి డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మా కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు అత్యు త్తమ ప్రతిభ కనబరచటంతో ఆనందంగా ఉందన్నా రు. అనంతరం కళాశాలలో జరిగిన టువంటి అభినందన సభలో విద్యార్థిని విద్యార్థులను కాలేజీ సిబ్బంది అభినందించారు. ఈ ఫలితాలలో బికామ్ హానర్స్ నందు డి.సాయి రిషిత, జి.సుమంత్,జి.వెంకట్,ఏ.అలేఖ్య, బిఏ హానర్స్ నందు ఎమ్. తనుష్, జి. లతామాధురి,బి.ఎస్సీ హానర్స్ నందు డి.సుమన్, జి.కుమార్‌లను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఎం. హేమసుందర్ రావ్,డీజే సంజీవ్,జి.హరీషా, ఆర్.రాధాకృష్ణ, టి.సుబ్బారావు,ఎం.వంశీ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే కోన శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని బొద్దుకూరివారి పాలెంలో నూతనంగా నిర్మించనున్న లూథరన్ చర్చి శంకుస్థాపనలో ఎమ్మెల్యే కోన ఘుపతి పాల్గొన్నారు. దేవాలయాలు వల్ల మానసిక ప్రశాంతత ఉంటుందని భక్తిభా వంతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా లలిత కుమారి,ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు,ఉపాధ్యాయుడు నక్కా సంతోష్ వైఎస్ఆర్ సీపీ నాయకులు, సంఘ సేవకులు సంఘస్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం:శివభాగ్యరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయడానికి ఎందాకైనా సిద్ధమే అని శివ భాగ్యరావు పేర్కొన్నారు.ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆధ్వర్యంలో దగ్గుమలి వారిపాలెం క్రిస్టియన్ భవన్ వద్ద నుండి పాత బస్టాండు, చీల్ రోడ్డు మీదుగా పటేల్ నగర్ ఫస్ట్ లైన్ వరకు భారీ ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు. అనంత రం నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ తెలుగు ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మాజీ ఐఆర్ఎస్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాసేవ చేయడానికి సిద్ధమన్నారు. నియోజకవర్గంలోని సూర్యలంక బీచ్‌ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు సేవ చేయడానికి అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రజలకు భారంగా మారారన్నారు. నేను అలాంటి రాజకీయాలు చేయడానికి రాలేదని ప్రజల క్షేమమే నా క్షేమమని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు కాగిత వరప్రసాదరావు, పార్టీ కార్యవర్గ సభ్యులు కటికల మోషే, నమ్మి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఏపీ ఎస్టీయూ డిమాండ్
- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులుగా ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శిగా నరసింహారెడ్డి ఎంపిక

విశాలాంధ్ర-ఒంగోలు: 2024 డీఎస్సీ నందు అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెట్టడం రివర్స్ పరిపాలనగా ఉందని, ఉపాధ్యాయ సంఘాలు పోరాట ఫలితంగా గత ప్రభుత్వాలు రద్దుచేసిన విధంగానే అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఒంగో లులోని మల్లయ్య లింగం భవనంలో రాష్ట్రోపా ధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే ఎర్రయ్య, ఎన్నికల అధికారిగా చిత్తూ రు జిల్లా అధ్యక్షులు పి దేవరాజు రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించా ల్సిన ఆర్థిక బకాయిలైన పీఆర్సీ , అరియర్స్, డి ఎ డబ్బ్యూ, పిఎఫ్, ఏపీ జి ఎల్ రుణాలు క్లోజ్ లో చెల్లించకపోవడం, పీఆర్సీ ముందుగా ఐ ఆర్ ప్రకటిస్తామని ఇంతవరకు ఎటువంటి ప్రకటన చేయకపోవడం దుర్మార్గమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

2003 డీఎస్సీ వారికి ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సి హెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎర్రయ్య

ఎస్టీయూ నూతన జిల్లా అధ్యక్షులుగా కాగుటూరి ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శిగా జి నరసింహారెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా డి నాగయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా నర్రా కోటేశ్వరరావు, వేమ శేషు, డి తిరుపతి రెడ్డి, వై రామచంద్రారెడ్డి, ఎన్ ప్రసా దరావు, ఉపాధ్యక్షులుగా ఆర్ సంజీవ కుమార్, డి సిద్దిక్, ఎస్ సుజాత, ఎన్ శ్రీలత, ఎస్.కె యూసఫ్ షరీఫ్, తిరుపాల్, వి రామకృష్ణారెడ్డి, పి శ్రీనివాసులు, అదనపు కార్యదర్శిగా ఆర్ దేశ నాయక్, జి సుధాకర్ రావు,జెసి రమణారెడ్డి, ఎస్ నారాయణ రెడ్డి, అక్కుల నారాయణ, సహాయ కార్య దర్శిగా కోటాచారి, డి నబీ ఖాన్, జి మల్లేశ్వరి, జి శివ శంకర్, ఎన్ కాశయ్య, ఏ అనురాధ, జి మధుసూదన్‌రావు, బి శ్రీనివాసరావు, ఎం జనార్ధన్ రెడ్డి, ఆర్థిక కమిటీ సభ్యులుగా జి శ్రీనివాసరెడ్డి, పి ఆదినారాయణ, ఈ హనుమంతరావు, కె అమరేశ్వర్, ఎస్ సి కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లుగా దాసరి శ్రీనివాసులు, బి సి హెచ్ వెంకటేశ్వర్లు, బి వెంగళరెడ్డి, ఎస్ శ్రీనివాసరెడ్డి, కే ప్రసాద్, సిహెచ్ శ్రీనివాసులు, శ్యామల దేవి, ఎం ఎల్ నారాయణ, మైనార్టీ కన్వీనర్‌గా ఎస్ కే మౌలాలి, సిపిఎస్ కన్వీనర్‌గా గనివి శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ పిలుపు
- కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ రైతాంగానికి,కార్మికులకు చేసిన మోసాన్ని నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సోమ వారం బంద్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తకోట మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించింది అన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, గనులు, విద్యుత్, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకింగ్, ఎల్ఐసి వంటి సంస్థలన్నిటిని అదాని, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన, మరో రూపంలో వాటిని అమలు పరుస్తూనే ఉంది అన్నారు. విద్యుత్ సత్తా సవరణ బిల్లును పార్లమెంటు ముందు పెట్టింద న్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువులపై జిఎస్టి పేరుతో పన్నులు పెంచిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 16న గ్రామీణ భారత బందును, పారిశ్రామిక సమ్మెను నిర్వహిస్తున్నామని, దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ డి సర్దార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి మరింత ద్రోహం చేసిందన్నారు. ప్రత్యేక హోదాను నిరాకరించిందన్నారు. వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయడం లేదన్నారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వాసితుల నష్టపరిహారం, పునరావాసం తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే జోన్ కు ఎగనామం పెట్టారన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వకపోగా తెలుగు ప్రజల పోరాట సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మటానికి సిద్ధమయ్యారు అన్నారు. రాజధాని నిర్మాణం పట్టెడు మట్టితో సరిపెట్టారు అన్నారు. కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్రానికి ద్రోహం తల పెట్టారన్నారు. ఇటువంటి బిజెపిని రాష్ట్రం నుంచి కాకుండా దేశం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు పి విఆర్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని రైతు, కార్మిక, ప్రజా అనుకూల విధానాలకై పోరాడాలని, కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 16 నిర్వహించే దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బోడపాటి సుబ్బారావు, ఏపీ భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి బి హరికృష్ణ, ఏపీ ముఠావర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కందుకూరి శుభాన్ నాయుడు, రిమ్స్ కార్మిక సంఘం నాయకులు సుబ్బారావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

- ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న భావిభారత పౌరు లు కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.సోమవారం సంతమాగులూరు మండలం లోని గొట్టిపాటి అతిథి గృహంలో బల్లికురవ మండలం గొర్రె పాడు గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వారు వైకాపాన్ని వీడి టిడిపిలో చేరారు.వీరికి గొట్టిపాటి పార్టీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ పన్నుల బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తం పీలుస్తూ మాయమాటలు చెప్పున్న సీఎం జగన్ వల్ల ఏపీ సంక్షోభ రాష్ట్రంగా మారిందనీ గొట్టిపాటి మండిపడ్డారు. ఈ కార్యక్ర మంలో మక్కెన స్వాములు,రాయల అంకమ్మరావు, గుంటూరు వెంకటరామయ్య,మక్కెన సత్యనారాయణ,గొల్లపూడి చిన్న, జంగ్రాజుపల్లి పూర్ణయ్య,గుమ్మడేల చిన్న అంజయ్య,మెట్ల దానారావు,గుంటూరు గిరిబాబు,ఏలూరి నారాయణ,మక్కెన వెంకటేశ్వర్లు,కల్లూరి అశోక్ తదితరులు ఉన్నారు.

షర్మిలపై కోన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- దోనేపూడి దేవరాజ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డవు కాకపోతే బాపట్ల దాటనిచ్చే వాళ్లం కాదని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దోనేపూడి దేవరాజ్ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు. అంబేద్కర్ భవన్లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవరాజ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా క్రితం జిల్లా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బాపట్లకి వచ్చిన నేపథ్యంలో ఆమెపై చులకన పదజాలంతో స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మహి ళా అధ్యక్షురాలు దండు రేణుక మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ బాపట్లలోనే కాలర్ ఎగరేసుకొని తిరుగు తున్నామని మమ్మల్ని దాటుకొని మీరు బ్రిడ్జి దాటి బాపట్ల టౌన్‌లోకి రాగలరా అని కోన రఘుపతి సవాల్ విసిరారు. మండల అధ్యక్షులు శంకర్ రెడ్డి,బక్క రోశయ్య, బన్నీ, శీలం సాగర్,రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వేటపాలెం : కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న నిర్వహించ నున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏఐఎఫ్ టియు న్యూ ఆధ్వర్యంలో సోమవారం చిన్న బజార్ సెంటర్లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పింజల భూషణం బాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకురాలు ఎస్.లలిత కుమారి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతాంగానికి వ్యతిరేకంగా తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పి రద్దు చేయలేదని విమ ర్శించారు.కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లను తీసుకురావడం పట్ల ఆమె ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో వార్త కోట సుబ్బారావు,ఐ.విజయ సారథి,టి.కృష్ణారెడ్డి, ప్రజాగాయకుడు షేక్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు గడులోగా పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకుని బాధితులకు త్వరిత గతిన న్యాయం చేయాలని అడిషనల్ ఎస్పీ పి.మహేష్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు,భూ వివాదాలు,ఇతర సమస్యలపై 48 మంది అడిషనల్ ఎస్పీకి విన్నవించుకున్నారు. స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-యద్దనపూడి: రాష్ట్రంలో మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పర్చూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలకు అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. మహిళలకు వడ్డీ భారం లేకుండా సున్నా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టారని,ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. యద్దనపూడి మండలంలో 621 స్వయం సహాయక సంఘాలకు నాలుగో విడతలో మొత్తం 21 కోట్ల మహిళల ఖాతాలో జమవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా మహిళ సంఘాలకు నమూనా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చుండి నారాయణమ్మ,ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ నాగరాజు, డ్వాక్రా కో-ఆర్డినేటర్ లక్ష్మణాచారి,ఎపిఓ వెంకట్రావు, మండల సమైక్య అధ్యక్షురాలు అనంతలక్ష్మి,యద్దనపూడి సొసైటీ అధ్యక్షులు గోరంట్ల సాంబశివరావు,రావూరి వేణుబాబు,ముప్పల రాంబాబు,యద్దనపూడి సర్పంచ్ కొల్లేరు రేణుక,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు డాక్టర్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర-బాపట్ల: విద్య,వైద్య రంగాలలో బాపట్లకు విశేషమైన సేవలందించిన డాక్టర్ వైయస్ కృష్ణమూర్తి చిరస్మరణీయులని ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ బి.శరత్‌బోస్ అన్నారు. కృష్ణమూర్తి ఆరో వర్ధంతి ని సోమవారం టౌన్ హాల్‌లో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాపట్ల విద్యా కేంద్రంగా భాసిల్లడానికి కృషి చేసిన వారిలో ఆయన అగ్రగణ్యులన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గా విద్యాపరంగా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆర్ట్స్ కళాశాల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడ్డారన్నారు. వైద్యుడిగా నాలుగు దశాబ్దాల పాటు బాపట్ల ప్రజలకు గణనీయమైన సేవలందించారన్నారు. ఫోరం కార్యదర్శి డాక్టర్ పి.సి సాయిబాబు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాల్యాద్రి, అధ్యాపకులు, విద్యార్థులు, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ నిరసన



విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవో రూపంలో ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వం జీవోలు ఇచ్చేంతవరకు రకరకాలుగా నిరసనలు తెలియజేస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంస్థ జిల్లా సమ్మె చేసినప్పుడు తెలియపరుస్తూ 13న నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని పారిశుధ్య కార్మికులు నిరసన తెలియపరచడం జరుగుతుందని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు అన్నారు. జిల్లా మున్సిపల్ కార్మికుల జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు, మాల్యాద్రి, అంకాలు సత్యవతి సాల్మన్,డి.దుర్గా గోపమ్మ శారద కార్మికులు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్‌లో 'శ్రీసాధన' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మార్కాపురం: ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం సోమవారం ఉదయం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగా, బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం నుండి ఈపూరి ధనలక్ష్మి విశ్వవిద్యాలయం మొదటి ర్యాంకు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కప్ప గంతుల మధుసూదన్, డైరెక్టర్లు డి. రాజగోపాల్‌రెడ్డి, ఎం.వి కృష్ణారెడ్డి, వి.ఆర్.కె ప్రసాద్, వెన్నా కృష్ణారెడ్డి, జి.యల్ రమేష్‌బాబు ధనలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ధనలక్ష్మి బి.కామ్ లో 8.93/10, బి.యస్.సి ఆనర్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం నుండి షేక్ షాజీదా 8.63/10, జంతుశాస్త్రం నుండి పఠాన్ సమీరా 8.58/10, రసాయన శాస్త్రం నుండి ఐనోలు వెంకటరమణ 8.24/10, వృక్ష శాస్త్రం నుండి షేక్ గంటా కరిష 8.13/10 ఎస్.జి.పి.ఏ సాధించారని ప్రిన్సిపాల్ వివరించారు.విద్యార్థులు 91శాతం సగటు ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రత్యేక సభలో ప్రిన్సిపాల్‌తో పాటు డైరెక్టర్లు డి. రాజగోపాల్ రెడ్డి ఎం.వి కృష్ణారెడ్డి, వి.ఆర్.కె ప్రసాద్, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జి. యల్ రమేష్‌బాబు, వైస్‌ప్రిన్సిపల్ పి.శ్రీధర్ కుమార్, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్ శేషుకుమార్, కళాశాల అకడమిక్ ఇన్చార్జ్ పి.ఆర్.కె ప్రసాద్, కామర్స్ విభాగ అధ్యాపకులు ఓ. ఏడుకొండలు, పి.బాబు, రసాయన శాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, గణిత శాస్త్ర విభాగాధిపతి జె రాము, సాంఖ్యాక శాస్త్ర విభాగాధిపతి బి పోలిరెడ్డి, కంప్యూటర్సైన్సు ఉపన్యాసకులు యమ్.వి రాఘవేంద్ర, హెచ్ శ్రీలక్ష్మీ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శుభాకంక్షలు తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయం

విశాలాంధ్ర-పీసీపల్లి:పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయుటనం దించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం పెదవరిమడుగు ప్రాథమిక పాఠశాలలో రూ.15 వేల విలువైన మొక్కలను నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూ.10 వేలు , గ్రామస్తులు మోతుకూరి బ్రహ్మయ్య రూ. 5మేల విలువ గల మొక్కలను అందించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నరసింహం విద్యా వాలంటీర్లకు రూ.10వేలు, మసూర బియ్యం కొరకు ప్రధానోపాధ్యాయులు స్వర్ణ వెంకటరమణయ్య రూ.10 వేలు విరాళం అందించారు. విద్యాశాఖ అధికారి విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నరసిహం దాతలను అభినందించారు. జంపన రమణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జ్‌గా పుట్లూరు



విశాలాంధ్ర-దర్శి : కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ పుట్లూరు కొండారెడ్డి నియమిస్తూ పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని పుట్లూరి అన్నారు. కృష్ణాజిల్లాలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

విశాలాంధ్ర-కనిగిరి : ఇటీవల మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మెలో ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లకు సంబంధించిన జీవోలు వెంటనే విడుదల చేయాలని కనిగిరి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆలూరి కోటయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. విగ్రహం వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ సమ్మెలో అంగీకరించిన డిమాండ్ల ప్రభుత్వ జీవోలు విడుదల చేయాలని లేకుంటే మంగళవారము మున్సిపల్ ఆఫీసు కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలతో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సియాద్రి అశోక్, గంగవరం కిరణ్, షేక్ నాసర్వలి, పోలిచర్ల సుబ్రహ్మణ్యం, మస్తాన్వలి శేషయ్య, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

పరిధి దాటి వైద్యసేవలందిస్తే చర్యలు

జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి సురేశ్

విశాలాంధ్ర-త్రిపురాంతకం: ప్రాథమిక చికిత్స వరకే ఆర్ ఎంపీల పరిధి అంటూ జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి సురేశ్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని ఆర్ఎంపీ వైద్యులకు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి నాగేశ్వరావు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యులు పరిధి దాటి వైద్య సేవలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రాథమిక చికిత్స చేసిన వెంటనే ప్రభుత్వ వైద్య శాలకు సిఫారసు చేయాలని అన్నారు. ఆరోగ్య శ్రీ పదకంపై అవగాహన కల్పించాలని సూచించారు. వై పాలెం వైద్యశాల సూపర్డెంట్ శ్రీనివాసరావు, మరికొందరు వైద్య శాల సిబ్బంది,అర్ యం పి వైద్యులు పాల్గొన్నారు.

సీనియర్ వైద్యుడు 'చప్పరం'నకు ఘన నివాళి

విశాలాంధ్ర-కనిగిరి: సీనియర్ వైద్యుడు చప్పరం గురుబ్రహ్మానికి సోమవారం సీపీఐ నాయకులు నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ యాసిన్,మండల కార్యదర్శి జి.పి. రామారావు మాట్లాడుతూ గురుబ్రహ్మం దానగుణ సంపన్నులని, మంచితనం, మానవత్వానికి మూర్తి భావించిన మహోన్నత వ్యక్తిని అన్నారు. వైద్య వృత్తినే దైవంగా భావించిన గురుబ్రహ్మ మృతి తీరనిలోటని అన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఖాసీంవలి, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, వీరావలి, ఖాదర్బాషా పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఇరిగినేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ఏడో వర్ధంతి సోమవారం స్వగ్రామమైన మోపాడు, బొట్లగూడూరులలో జరిగింది. మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇరిగినేని ఘాటు వద్ద సమాధికి ఘన నివాళులర్పించి బస్టాండ్ సెంటర్, బట్లగూడూరులో గల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితమై సర్పంచి, పంచాయతీ ప్రెసిడెంట్, మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా ఎన్నికై కనిగిరి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచారన్నారు. నేటి తరం యువతకు ఆదర్శప్రాయం అన్నారు. అదే బాటలో పయనిస్తూ గత పది సంవత్సరముల నుండి పదవి లేకపోయినప్పటికీ కనిగిరి ప్రజలను అంటిపెట్టుకొని ఉన్నానన్నారు. ఇరిగినేనికి నివాళులర్పించిన వారిలో పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ రావు, ఇరిగినేని తనయుడు రవీంద్రబాబు, మాజీ ఎంపీపీలు పోతు కొండారెడ్డి, గుంటుపల్లి దశరధ రామయ్య, ఆవుల నాగేశ్వరరావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర రెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, మోరబోయిన గంగరాజు యాదవ్, దేవరపు మాల్యాద్రి, సయ్యద్ అమీర్ బాబు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, కోట చిన్న వెంకటేశ్వర్లు, దేవరపు మాల్యాద్రి, షేక్ ఖజా రహమతుల్లా తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

‘ఉగ్ర’ విజయం తథ్యం

టీడీపీ మండలస్థాయి విస్తృత సమావేశంలో నూకసాని

విశాలాంధ్ర-పీసీపల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కనిగిరి అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి విజయం తథ్యమని ఆ పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ అన్నారు. పీసీపల్లిలో మండలఅధ్యక్షులు వేమూరి రామయ్య అధ్యక్షతన సోమవారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూకసాని మాట్లాడుతూ అవినీతి అరాచక పాలనను గద్ద దించడానికి ప్రజలు సంసిద్దంగా ఉన్నారన్నారు. దూర దృష్టి గల నాయకుడు చంద్రబాబు అన్నారు. కార్యకర్తలు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అత్యధిక మెజార్టీ పై దృష్టి సారించాలని ఆదేశించారు. సూపర్ సిక్స్ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నరసింహారెడ్డి కనిగిరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారనిఅన్నారు.

ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, సీఎం జగన్ అరాచక అవినీతి పాలనను ప్రజల్లోకి చంద్రబాబు నాయుడు తీసుకెళ్తుంటే 75 ఏళ్ల వయసులో అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారని, తగినమూల్యం చెల్లించకతప్పదన్నారు. ప్రజలు అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని, బడుగు బలహీన వర్గాలకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.

18 కుటుంబాలు టీడీపీ తీర్థం

మండలంలోని చౌటుగోగులపల్లి గ్రామానికి చెందిన 18 కుటుంబాలు చౌటు గోగులపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మడకా గురుబ్రహ్మం బూత్ ఇంచార్జ్ ఓలేటి వీరాంజనేయులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నూకసాని బాలాజీ, నరసింహారెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.సుగమంచి నాగభూషణం, సుగమంచి శ్రీనివాసులు, మాడకా బ్రహ్మం, బీసపాటి శ్రీనివాసులు చేరారు. క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంఛార్జిలు,తెలుగు యువత అధ్యక్షులు, కార్యదర్శులు మైనారిటీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

విశాలాంధ్ర-కంభం: మండల పరిధిలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ఈ ఎం.అల్ఫన్స్ , ఈఈ కె. వెంకటేశ్వర్లు, ఏఈ డిపి ఈ పి. వి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ ఏడిఈ బాల అంకయ్య, ఏఈ వెంకట నరసయ్య మార్కాపురం డివిజన్‌లోని ఏ డి ఈ, ఏఈలు, విద్యుత్ సిబ్బంది 42 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. అక్రమంగా విద్యుత్ వాడుతున్న ఏడుగురికి రూ. 1,65,000, 22 మందికి రూ.82,500 అపరాధ రుసుము విధించారు. ఎక్కువగా లోడు వాడుతున్న ఆరుగురికి రూ.1,66,000 అదనపు రుసుము విధించారు. అక్రమ విద్యుత్ వాడటం నేరమని, వారి వివరాలు 1912 కు చాలా అందించాలని అధికారులు కోరారు.

గ్రామీణ బంద్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-చీమకుర్తి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఈ నెల 16న జరుగుతున్న గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ రైతులను తీవ్ర ఇబ్బంది చేస్తూ కార్పొరేట్ అనుకూల వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. రైతంగా ఉద్యమాన్ని తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలు పరుస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలి, ఇచ్చి సామాన్య ప్రజల నడ్డివిరుస్తుందన్నారు. నిత్యవసర వస్తువులను పై జిఎస్టి పేరుతోటి పన్నులు పెంచిందన్నారు. పేద రైతులు, కవులు రైతులు , కార్మికులకు లక్ష యాభై వేల మంది ఆత్మహత్య చేసుకున్నారు. బీజేపీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలన్నారు. చిన్నపరెడ్డి, ఆంజనేయులు,ఆంజనేయులు, కొల్లూరి వెంకటేశ్వర్లు, వెంకయ్య, ఓబుల్ రెడ్డి, పూసపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

పనుల వివరాలు తెలియజేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో 2024-2025 ఆర్థిక సంవత్సరం సంబంధించి పనుల వివరాలు తెలియజేయాలని ఎంపీడీవో బి. శంకరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 20 గ్రామ పంచాయతీలలో 400 పనులకు సంబంధించి 2కోట్ల 70 లక్షల పనులు గుర్తించడం జరిగిందని చెప్పారు. వాటి వివరాలను నివేదికల ద్వారా సంబంధిత కార్యాలయంలో అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఏపీఓ కే నాగరాజు, ఈసీ ఎం ప్రసాద్, టీఏలు జి శ్రీనివాసులు, పి బలరాం, డి వెంకటకృష్ణ, ఏ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో శ్రీసరస్వతి విద్యార్థులకు ర్యాంకులు

విశాలాంధ్ర-ఒంగోలు: ఆంధ్రకేసరి యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు కాలేజ్ ఛైర్మన్ ఎవి రమణారెడ్డి తెలిపారు. బిబిఎగ్రూప్ లో దేవూరి చంద్ర మాధవ 7.77 పాయింట్స్ తో యూనివర్సిటీ మొదటి స్థానం లో నిలిచాడు. తమ్మినేని ప్రమోద్ 7.42 రెండో స్థానం, షేక్ నాయబ్ రసూల్ 6.15 తో తృతీయ స్థానం సాధించారు. బిసిఎ గ్రూపు లో సెట్టిపల్లి సాయి శ్రుతి 8.25 ప్రథమ స్థానం, శంకే రుషిత 7.78 రెండవ, తోట సౌమ్య 7.72 మూడవ స్థానం సాధించారు. బిఎస్సీ హానర్స్ లో కంచర్లపల్లి దేవక నందన్ 8.72 ప్రథమ స్థానం, నంగనం సౌజన్య 7.71 రెండవ, కసుకుర్తి నవ్య శ్రీ 7.42 మూడవ స్థానం సాధించారు. బికాం హానర్స్‌లోపెనుమాల నవ్య 7.58 ప్రథమ స్థానం, అద్దేపల్లి అఖిల 7.08 రెండవ స్థానం, శేషం ఇందు 7.03 మూడవ స్థానం సాధించారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్స్ గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి,సిఐఓ సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ నేతలు..

విశాలాంధ్ర-బాపట్ల: పిట్టల వానిపాలెం మండలం అల్లూరు గ్రామానికి చెందిన 11మంది వైసీపీ నాయకులు సోమవారం టీడీపీలో చేరారు. బాపట్ల పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కనుమూరి సాంబమూర్తి రాజు,అఫ్జల్, వెంకటపతి రాజు, నాగరాజు, రవి రాజు, మేక సుబ్బారావు, కొక్కిలి వెంకటకృష్ణ, పుట్టాల శ్రీను, భాస్కర్, బేతాళం రామరాజు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీలోకి డాక్టర్ ‘ఏలూరి’

విశాలాంధ్ర-మార్కాపురం : ఎస్ ఆర్ఎస్ లేబరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సోమవారం బిజెపి ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షం లో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పురందేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల నుండి అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ ఏలూరి రామచంద్రరెడ్డి లాంటి యువకులు బిజెపి పార్టీలోకి చేరడం హర్షనీయమని అన్నారు. సముచితమైన స్థానాన్ని కల్పించి ఆయన సేవలను వినియోగించుకుంటామని అన్నారు. మోదీ నాయకత్వం పట్ల దేశ ప్రజలు సంపూర్ణమైన విశ్వాసంతో ఉన్నారని అన్నారు. దేశంలో పరిపాలనలో అనేక నూతన సంస్కరణలు తీసుకొచ్చి అంతర్జాతీయంగా భారత్‌కు ప్రత్యేకమైన గుర్తింపును తీసుకొచ్చారన్నారు.

అదృష్టంగా భావిస్తున్నా ..

అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీలోకి చేరడం నా అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. తాను విద్యార్థి దశలో ఏబివిపి ఉద్యమంలో కీలకంగా పనిచేశానని అయన గుర్తు చేసుకున్నారు. పార్టీ పురోభివృద్ధి కోసం క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు. లంక దినకర్, మాధవన్, విష్ణువర్ధన్ రెడ్డి, శివారెడ్డి తదితరులకు డాక్టర్ ఏలూరు రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సీతా నాగులవరం నుంచి...

విశాలాంధ్ర-తర్లుపాడు : దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన విధానానికి మెచ్చుకుని మండలంలోని సీతా నాగులవరం గ్రామం నుండి కొన్ని కుటుంబాలు చెందిన వారు బిజెపిలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశాన్ని అభివృద్ధి పరుస్తున్నందుకు ఆకర్షితులై మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం తర్లుపాడు మండలం సీతానగలవరం గ్రామంలో కొన్ని కుటుంబాలు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో చేరమన్నారు. వారికి సాదరంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. చేరినవారిలో మందాడి శ్రీనివాసులు బెల్లం కాశయ్య శఖమూరి చంద్రశేఖర్ రావూరి రామకృష్ణ వేల్పుల చెన్నకేశవులు రావూరి రమేష్ తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు యువకులు మేధావులు జాతీయ భావాలు కలవారు అందరూ బిజెపిలో చేరి దేశ పటిష్టత కోసం పనిచేయాలని కోరడం జరిగినది. మండల అధ్యక్షులు గాయం లక్ష్మిరెడ్డి వాసవి ప్రియ లింగాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : జనసేన పార్టీ ఆత్మీయ సమావేశాన్ని జనసేన మండల అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త పాకనాటి గౌతంరాజు పర్యవేక్షణలో త్రిపురాంతకంలో నిర్వహించారు. టీం-99 సభ్యులు పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క జన సైనికుడు నడుము కష్టించి పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామస్థాయి నుండి పనిచేసే ప్రతి కార్యకర్త సలహాలను సూచనలను గౌరవిస్తూ అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు. పాలెం సురేష్ తోట శివాంజనేయులు బుర్రు శ్రీనివాస్, దొరడ్ల సుబ్రహ్మణ్యం, మారిశెట్టి చంద్రశేఖర్, జిల్లా సమన్వయ కార్యదర్శి చిన్న పాలు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు ఎనిబెర జాని, ప్రసాద్, సుధాకర్, సుబ్బారావు, వై అంజి, సత్యం, శీను ఆర్ ఏడుకొండలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు గుర్తింపు తెచ్చింది టీడీపీనే...



విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలులోని పాడిబండ్ల గోపాల స్వామి మండపంలో జయహో బిసి సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ బాలాజీ, పార్టీ పరిశీలకులు వినుకొండ సుబ్రమణ్యం, పార్టీ నాయకులు హాజరయ్యారు.జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్న బీసీలకు అన్ని రకాలుగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత టిడిపి దేనని అన్నారు. ఎన్టీ రామారావు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి సమాజంలో ఉన్నతమైన హోదా ఇచ్చారని అన్నారు. చంద్రబాబు హయాంలో టీటీడీ చైర్మన్‌గా పుట్టా సుధాకర్ యాదవ్ నియమించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్ని మాయమాటలు చెప్పినప్పటికి బలహీన వర్గాలు ముఖ్యంగా అట్టడుగు వర్గాలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని దీన్ని ఏశక్తి ఆపలేదని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ధీమా వ్యక్తం చేశారు.

మహాసంకల్ప సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు: అణగారిన వర్గాలపై ప్రభుత్వ అణచివేత, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఈనెల 14న జరుగు అధిక జన మహా సంకల్ప సభను జయప్రదం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతుందన్నారు. పేదరికం, అనచివేత, దోపిడీ సామాజిక న్యాయానికి నోచుకోని అధిక జనుల కోసం విజయ్ కుమార్ ఈ సభను ఏర్పాటు చేస్తున్నారన్నారు. 77 ఏళ్ల స్వాతంత్ర పాలనలో అగ్రకుల మనువాదుల పాలనలో అధిక జనులైన పేదలు ఆకలి, అవిద్య, ఆర్థిక దోపిడీ అధికారానికి దూరంగా అల్లాడుతున్నారన్నారు. అల్ప సంఖ్యాకులుగా ఉన్న అగ్రకుల మనువాదులు అధిక జనులైన వారిని రూపాయి బియ్యం పెన్షన్ల పేరిట మోసం చేస్తున్నారన్నారు. అధిక జనులు ఓట్లు వేసే యంత్రాలుగా మారిపోయి అగ్రకుల జండాలను మోసే ఎన్నికల కూలీలుగా మిగిలిపోయారన్నారు. అధిక జనుల్లో నెలకొన్న ఈ అసంతృప్తిని అస్పృశ్యతను అధికార దోపిడీని అగ్ర కులాల రాజకీయ వ్యాపారాన్ని ప్రత్యక్షంగా ప్రజలతో పంచుకోవడానికి విజయ్ కుమార్ 142 రోజులు 2729 కిలోమీటర్లు పర్యటించాడన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆర్థిక అణచివేత దళితుల దోపిడీతో అధికార సామాజిక వర్గం పెట్రేగి పోయిందన్నారు. గతంలో అమలులో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దు చేసిందని దళితులు ఆవేదన చెందుతుందన్నారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు జైలు నుంచి బయటికి వస్తే దండలు వేసి ఊరేగింపు చేయడం ఈ ప్రభుత్వ దళిత వ్యతిరేక ఫ్యాక్షన్ కి నిదర్శనం అన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఒక్క పోస్టుకూడా భర్తీ చేయకుండా మరలా మరో ఏడాది పొడిగించడం ఈ ప్రభుత్వం మాయాజాలం అన్నారు. శ్మశానాల వసతి కూడా లేదన్నారు. దళిత ఎంఎల్ఏ లు, మంత్రులు తమ పదవుల కోసం ప్రభుత్వంతో రాజీ పడి డమ్మీలుగా మారారన్నారు. మార్కాపురం లోని బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత హక్కుల పరిరక్షణ సమితి మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు జనుమల నాగయ్య ఆధ్వర్యంలో కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. మాలపోలు శాంత కుమార్, వి.సి.కె పార్టీ నియోజవర్గ అధ్యక్షులు నూతలపాటి రాజు, వి.సి.కె పార్టీ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి పులుకురి మే, తపెట్ల శ్రీనివాసులు, జుంజు మహేష్, రెడ్డిపోగు తిమోతి, కాకుమాని రవి తదితరులు పాల్గొన్నారు.

క్విస్ విద్యా సంస్థలు వూసాంగ్ విశ్వవిద్యాలయంతో గ్లోబల్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రపంచ విద్యా ప్రమాణాలు, సహకార ఆవిష్కరణలకు దాని నిబద్ధతను నొక్కిచెప్పే ఒక మైలురాయి చర్యలో క్విస్ విద్యా సంస్థలు గత నెల 22న దక్షిణ కొరియాలోని డేజియోన్‌లో ఉన్న వూసాంగ్ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. దక్షిణ కొరియాలోని టాప్ 5 ప్రైవేట్ యూనివర్సిటీలలో ఒకటి, సంస్థ యొక్క గ్లోబల్ ఔట్రీచ్, డెవలప్‌మెంట్ ప్రయత్నాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. క్విస్ విద్యాసంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఈ సహకారాన్ని 'క్విస్ ప్రయాణంలో ఒక పెద్ద మైలురాయి''గా అభివర్ణించారు, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో అంతర్జాతీయ పరిశోధన... అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో దాని కీలక పాత్రను నొక్కి చెప్పారు. "ఈ భాగస్వామ్యం అత్యున్నత స్థాయి విద్యా అవకాశాలను అందించడంలో మా అచంచలమైన అంకితభావానికి నిదర్శనం మాత్రమే కాదు, విద్యా సంస్కరణలు మరియు స్థిరమైన అభివృద్ధి యొక్క ప్రపంచ లక్ష్యాలను సాధించడంలో ముందడుగు'' అని డాక్టర్ చక్రవర్తి పేర్కొన్నారు.క్విస్ , వూసాంగ్ విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం కేవలం విద్యాపరమైన సహకారం కంటే ఎక్కువ. ఇది రెండు సంస్థల విద్యార్థులు, అధ్యాపకులను సహకార పరిశోధన, నైపుణ్యం, ఇంటర్ డిసిప్లినరీ కెపాసిటీ బిల్డింగ్‌లో అవకాశాల సంపదతో కలిపే వంతెన. ఈ చొరవ యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ డిమాండ్‌లతో నేరుగా సమలేఖనం చేయబడింది. ఇది భారతదేశం యొక్క జాతీయ విద్యా విధానం 2020 యొక్క ఆదేశాలకు కట్టుబడి ఉంది, ఇది విద్య యొక్క అంతర్జాతీయీకరణ, పరిశోధన సహకారం మరియు విద్యార్థుల్లో ప్రపంచ నైపుణ్యాల అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ఒప్పందం ప్రకారం, రెండు సంస్థల విద్యార్థులు, అధ్యాపకులు మార్పిడి కార్యక్రమాలు, ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు మరియు సహకార అకడమిక్ ఈవెంట్‌లు మరియు సెమినార్‌లలో పాల్గొంటారు. ఈ కార్యకలాపాలు విద్యా అనుభవాన్ని మెరుగుపరచడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి , యుఎన్ ఎస్‌డిజిలలో వివరించిన ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి రూపొందించబడ్డాయి. గ్లోబల్ జాబ్ మార్కెట్‌లో అత్యంత విలువైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి కొత్త మార్గాలను తెరుస్తుంది. క్విస్ విద్యా సంస్థలు మరియు వూసాంగ్ విశ్వవిద్యాలయం ఈ ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినందున, విద్యార్థులు మరియు అధ్యాపకులకు భవిష్యత్తు ఆశాజనకంగా కనిపిస్తోంది.

స్పందన అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : స్పందనలో వచ్చిన ప్రతి అర్జీకి అధిక ప్రాధాన్యం ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్" కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో సుమారు 250 అర్జీలు వచ్చాయన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్దిష్ట వ్యవధిలోగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఒకే సమస్యపై ప్రజలను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుకోవద్దని అధికారులను ఆయన ఆదేశించారు. అర్జీలను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను వారికి అర్ధమయ్యేలా వివరించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు పంపాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పందన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల పై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

సమస్యలపై అధికారుల వద్దకి వెళ్తే కచ్చితంగా పరిష్కారమవుతుందనే నమ్మకం ప్రజలలో కలిగేలా పనిచేయాలన్నారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడారు. శింగరాయ కొండ మండలం సోమరాజుపల్లి గ్రామం నుంచి బి.నాగేంద్రమ్మ ఫోన్ చేశారు. చేయూత పథకానికి సంబంధించి వాలంటీరు, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ నిర్దిష్ట సమయంలో తమ దరఖాస్తును నమోదు చేయలేదని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. కంభం మంచి రహంతుల్లా ఫోన్ చేశారు. కొందరు తమ స్థలాలను ఆక్రమించి బెదిరిస్తున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బేస్తవారిపేట మండలం పాపాయపల్లి గ్రామం నుంచి పి. వెంకటస్వామి ఫోన్ చేశారు. తాను దివ్యాంగుడినని, జగనన్న ఇళ్ల స్థలాలు దూరంగా స్థలాన్ని కేటాయించడంతో ఇబ్బందిగా ఉందని దగ్గరలో ఇప్పించవలసినదిగా కలెక్టరు కోరారు. సమస్యను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్ ఝాన్సీ లక్ష్మి, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

16న 'మహాసూర్య వందనం'

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 16న ప్రకాశం జిల్లా పరిపాలన విభాగం ఆధ్వర్యంలో ప్రణవ సంకల్పయోగ సమితి సహకారంతో 'మహా సూర్య వందనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 3,000 మంది విద్యార్థులతో 108 పర్యాయములు సూర్య నమస్కారములు నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలియజేస్తూ దీనికి సంబంధించిన పోస్టర్ ను ఆయన సోమవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత్ టాలెంట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మరియు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సూర్య నమస్కారాల ఆవశ్యకతను సమాజానికి తెలియ చేయడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే అని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్. శ్రీలత, స్టెప్ సి.ఈ.ఓ. ఎం.వి.ఎస్.లోకేశ్వర రావు, డిప్యూటీ డి.ఈ.ఓ. అనిత రోజ్ రాణి, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

దొంగ పట్టాలు రద్దు చేయాలి

సిలోన్ కాలనీవాసుల దీక్ష

విశాలాంధ్ర - వేటపాలెం: కోర్టులో ఉన్న సిలోన్ కాలనీలో రిటైర్డ్ వేటపాలెం ఎమ్మార్వో ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలని కోరుతూ సోమవారం సిలోన్ కాలనీవాసులు దీక్ష చేపట్టారు.లంచాలు పుచ్చుకొని కోర్టు వివాదంలో ఉన్న స్థలాకి పట్టాలిచ్చిన ఎమ్మార్వోపై చర్య తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో కాలనీ వాసులతో జరిగిన నిరవధిక నిరాహార దీక్షను ఆర్డీవో హామీ మేరకు సాయంత్రం విరమించారు. కాలనీలో ఆక్రమణలను ఖాళీ చేయాలని 1996లో హైకోర్టు ఆర్డర్ ఇచ్చింది దీనిపై 2016 నుండి స్టే కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో లంచాలకు కక్కుర్తి పడి రిటైర్డ్ ఎమ్మార్వో అశోక్‌వర్ధన్ పట్టాలు మంజూరు చేసి వైఎస్ఆర్పిపి ఇన్చార్జి కారణం వెంకటేష్ ద్వారా వైఎస్ఆర్పిపి నాయకులు కట్ట గంగయ్య మధ్యవర్తితో నిర్వహించి పట్టాలి ఇప్పించడం విచారకరమని నాయకులు కొండయ్య అన్నారు. సమస్యపై కాలనీవాసులు పలుమార్లు వెంకటేష్‌ను కలిసి వివరించినప్పటికీ దొంగ పట్టాలు ఇవ్వడం పలు అనుమానాలకు తాగిస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాలనీ సమస్యపై వైఎస్ఆర్పిపి నేతలు న్యాయబద్ధంగా వ్యవహరించాలని పలుమార్లు కట్ట గంగయ్య కాలనీ సమస్యపై జోక్యం చేసుకొని గొడవలు సృష్టిస్తున్నారని ఆయన వైఖరిపై సెప్టెంబర్‌లోనే ఆందోళన చేసామని పట్టాలు లబ్ధిదారులు కాకుండా గంగయ్య ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి అని ఎమ్మార్వో లంచంలో ఈయన వాటా ఎంతని కొండయ్య ప్రశ్నించారు. స్థలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించడంలో కోర్టుకి ఆన్సర్ వేసి సమస్యను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు తీవ్రమైన జాప్యం చేస్తున్నారని కాలనీ వాసులు ఆర్డీవోకు వివరించారు. సర్వే నెంబర్ 370, 371లలో ఇచ్చిన 15 పట్టాలు రద్దు చేయాలని కాలనీ స్థలాన్ని సర్వే చేయాలని ఎమ్మార్వో పై చర్య తీసుకోవాలని ఆర్డీవో కోరారు. ఆర్డీవో మూడు నాలుగు రోజుల్లో కాలనీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని ఎమ్మార్వో ఇచ్చిన పట్టాలపై ఎంక్వయిరీ చేసి వాస్తవాలు దిగుచేలుస్తామని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆర్డీవో ఇచ్చిన హామీ మేరకు ఆందోళన తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని నాలుగు రోజుల్లో పరిష్కారం కాకపోతే దీక్షలు తిరిగి కొనసాగిస్తామని కాలని వాసులు అన్నారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్.బాబూరావు పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేశారు.సిలోను కాలనీ వాసులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని పట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాందిశీక కాలనీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శివనాడియన్ సత్తి వేలు, కర్ణ, వినోద్ సెల్వరాజ్,అల్లిరాణి సెల్వి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మైనార్టీలు అండగా నిలవాలి

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా రాబోయే ఎన్నికల్లో మైనార్టీలు తోడుగా నిలవాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర రెడ్డి కోరారు. పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులుగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త ప్రముఖ లాయరు సయ్యద్ జావేద్ అన్వర్‌ను నియమించడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం నడుస్తుందని ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలను కాదని జగన్మోహన్ రెడ్డి సొంత ఇంచార్జిల్ని నియోజకవర్గాల్లో నియమించి ఎమ్మెల్యేలను పక్కనపెట్టినటువంటి ఘనత జగన్మోహన్ రెడ్డి గారికే చెందుతుందని,ప్రకాశం జిల్లా విషయానికొస్తే ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అయినటువంటి సురేష్‌ను కొండెపి నియోజకవర్గా నికి బదిలీ చేస్తూ , గుంటూరు జిల్లా మంత్రి అయినటువంటి మెరుగు నాగార్జున్‌ను సంతనూ తలపాడుకు బదిలీ చేస్తూ, ఎమ్మెల్యే సుధాకర్ బాబుని నియోజకవర్గం నుంచి ఆఫీసు ఇల్లు ఖాళీ చేసి పంపించినటువంటి ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికె దక్కిందన్నారు. మార్కాపురం , గిద్దలూరు నియోజకవర్గంకు సంబంధించి ఎమ్మెల్యేలను కూడా ట్రాన్స్ఫర్ చేస్తూ తీసుకున్నటు వంటి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ అలాగే ఒంగోలు ఎమ్మెల్యే బాలనేని శ్రీనివాస రెడ్డి ... నా రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి నియోజకవర్గంలో 25వేల పట్టాలు పంపిణీకి మాట ఇచ్చి చేస్తున్నానని చెప్పడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని అన్నారు. 2019లో ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నిధులు తెచ్చుకోలేక ఐదు సంవత్స రాలు బొక్కబోర్ల పడి చివరకు బతిమలాడుకొని పట్టాల పంపిణీకి నిధులు తీసుకొచ్చి అదేదో నువ్వు సాధించిన ఘనతగా చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.